ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • గురువారం 6 మార్చి 2025

# టీజీ ఎప్‌సెట్‌కు 50వేల మంది దరఖాస్తు

హైదరాబాద్ సిటీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ ఎప్‌సెట్ పరీక్షలకు ఇప్పటివరకు 50 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు పరీక్షల కన్వీనర్ డాక్టర్ డీన్ కుమార్ తెలిపారు. ఇందులో ఇంజనీరింగ్ విభాగానికి 31,805, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 16,317, రెండు విభాగాలకు కలిపి 36,48,158 మంది ఆన్‌లైన్‌లో బుధవారం సాయంత్రం నాటికి దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కాగా ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ, మే 2 నుంచి 5 వరకు ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు జరగనున్నాయి.

# ఫుట్‌వేర్ టెక్నాలజీలో అపార ఉపాధి అవకాశాలు

**» యువతకు అవగాహన కల్పించాలని**
**ఉన్నత విద్యామండలికి ఎఫ్‌డీడీఐ వినతి**

హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఫుట్‌వేర్ డిజైన్, డెవలప్‌మెంట్ రంగంలో పెద్దఎత్తున ఉన్న ఉపాధి అవకాశాలపై యువతకు తెలంగాణ ఉన్నత విద్యామండలిని అవగాహన కల్పించాలని ఫుట్‌వేర్ డిజైన్, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.తేజ్ లోహిత్ రెడ్డి కోరారు. ఈ మేరకు తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డిని బుధవారం స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యామండలితో కలిసి ప్రత్యేక అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ఎఫ్‌డీడీఐ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

గురువారం । 6 । మార్చి । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఫుట్‌వేర్ డిజైనింగ్‌లో కొత్త మెళకువలు

## ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



సాక్షి, హైదరాబాద్: ఫుట్‌వేర్ డిజైనింగ్‌లో ఆధునిక సాంకేతికత తీసుకొచ్చేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ డైరెక్టర్ ఎన్.తేజ్‌లోహిత్ రెడ్డి బుధవారం మండలి కార్యాలయంలో బాలకిష్టారెడ్డితో చర్చించారు. స్కూల్, కాలేజీ స్థాయిలో సరికొత్త డిజైన్ల తయారీకి తమ సంస్థ తోడ్పాటునిస్తోందని లోహిత్ రెడ్డి తెలిపారు. యువతకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించే ఈ కోర్సులను విద్యార్థుల్లోకి తీసుకెళ్లాలని ఉన్నత విద్యా మండలిని కోరారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, గురువారం 6 మార్చి 2025

# నేడు ఐసెట్ నోటిఫికేషన్ విడుదల

## 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ) : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల కానున్నది. అభ్యర్థులు ఈ నెల 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ. 550, బీసీ, జనరల్ విద్యార్థులు రూ.750 ఫీజుగా చెల్లించాలి. ఆలస్య రుసుము లేకుండా మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 8, 9న పరీక్షలు నిర్వహిస్తామని ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రవి తెలిపారు.

# 50 వేల చేరువలో ఎప్‌సెట్ దరఖాస్తులు

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. ఇప్పటి వరకు దరఖాస్తులు 50 వేలకు చేరువలో ఉన్నాయి. బుధవారం వరకు 48,158 దరఖాస్తులు వచ్చినట్టు కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఇంజినీరింగ్‌కు 31,805, అగ్రికల్చర్, ఫార్మసీకి 16,317, రెండు పేపర్లకు 36 చొప్పున మొత్తం 48,158 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు.

నవతెలంగాణ గురువారం 6 మార్చి 2025

# ఎప్‌సెట్‌కు 48,158 దరఖాస్తులు

## • కన్వీనర్ డీన్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్)కు 48,158 మంది దరఖాస్తు చేశారు. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగానికి 31,805 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 16,317 మంది రెండింటికీ 36 మంది కలిపి మొత్తం 48,158 మంది దరఖాస్తు చేశారని వివరించారు. ఆలస్య రుసుం లేకుండా వచ్చేనెల నాలుగో తేదీ వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశముందని తెలిపారు. ఆలస్య రుసుంతో అదేనెల 24 వరకు దరఖాస్తులను సమర్పించొచ్చని సూచించారు. ఏప్రిల్ 29 నుంచి మే ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే రెండు నుంచి ఐదో తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఇతర వివరాల కోసం **https://eapcet.tgche.ac.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

వెలుగు
గురువారం | హైదరాబాద్
06.03.2025
www.v6velugu.com



# ఎప్‌సెట్‌కు 48,158 దరఖాస్తులు

**హైదరాబాద్, వెలుగు:** టీజీ ఎప్‌సెట్‌కు భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. బుధవారం సాయంత్రం వరకూ 48,158 మంది అప్లై చేసుకున్నట్టు ఎప్‌సెట్ కన్వీనర్ దీన్ కుమార్ తెలిపారు. దీంట్లో ఇంజినీరింగ్ స్ట్రీమ్ కు 31,805 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ కు 16,317 మంది, రెండింటికీ 36 మంది అప్లై చేసుకున్నట్టు చెప్పారు. కాగా, ఈ నెల 1 నుంచి ఎప్ సెట్ దరఖాస్తుల ప్రక్రియ మొదలైన విషయం తెలిసిందే.


సాక్షి

## న్యూస్‌రీల్

# ఉన్నత విద్యాసంస్థలు నెలకొల్పాలి



సాక్షి ప్రతినిధి, కామారెడ్డి : జుక్కల్ నియోజకవర్గంలో ఉన్నత విద్యాసంస్థలు నెలకొల్పి, ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డిని కోరారు. బుధవారం ఆయన జుక్కల్ నియోజకవర్గానికి చెందిన సామాజిక కార్యకర్త జ్యోతిర్మయరెడ్డితో కలిసి బాలకిష్టారెడ్డితో సమావేశమయ్యారు. నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఫిషరీష్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, ఆగ్రో బేస్డ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లు, స్పోర్ట్స్ అకాడమీలు ఏర్పాటు చేయాలని కోరారు. తమ వినతులపై ఉన్నత విద్యామండలి చైర్మన్ సానుకూలంగా స్పందించారని జ్యోతిర్మయరెడ్డి 'సాక్షి'తో తెలిపారు.



# ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే



**అక్షరటుడే, నిజాంసాగర్ :** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాల కిష్టారెడ్డితో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ మండలానికి విద్యా సంస్థలను మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకుడు జ్యోతి రెడ్డి ఉన్నారు.